గూడూరు : పాకాల వాగులో దీపాలు వదులుతున్న భక్తులు

దంతాలపల్లి : పెద్దముప్పారంలో శివలింగానికి అన్నాభిషేకం

ఆలయాల్లో పాడ్యమి పూజలు

గూడూరు/దంతాలపల్లి, డిసెంబర్ 2 : పాలిపాడ్యమి సందర్భంగా గూడూరులోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు ఆలయంలో వెనుక ఉన్న పాకాలవాగులో గంగామాతకు మహిళలు దీపాలు అర్పించారు. అనంతరం ఆలయంలో పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. శివపార్వతులకు వడిబియ్యం అందించారు. కార్యక్రమంలో పూజారి సతీశ్ పాండే, పానుగంటి శ్రీనివాస్, దుర్గాల సోమశేఖర్, బీరం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు రమణశర్మ, పవన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివయ్యకు అన్నాభిషేకం చేశారు. సాయంత్రం భక్తుల దర్శనార్థం శివపార్వతులను ఊరేగించారు.

శివమాలధారణ చేసిన గౌడ కులస్తులు

సామూహిక శివ మాలధారణ

చిన్నగూడూరు, డిసెంబర్ 2 : మండల కేంద్రంలో గౌడ కులస్తులు నిర్వహిస్తున్న కంఠ మహేశ్వర స్వామి కల్యాణమహోత్సవం సందర్భంగా సోమవారం పలువురు శివ మాలధారణ చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ కుటుంబాలు మంగళ హారతులతో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట, డిసెంబర్ 2 : బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లో కలిశారు. కవితను కలసిన వారిలో మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్నతో పాటు గుగులోతు నరేశ్ ఉన్నారు.

కవితతో మాజీ ఎంపీటీపీ మారపంగు వెంకన్న

హెచ్ఐవీ రహిత జిల్లాగా నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : జిల్లాను హెచ్ఐవీ రహితంగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో హెచ్ఐవీ నివారణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, యువత పాల్గొన్నారు.

భవిష్యత్‌కు పునరుత్పాదక శక్తి అవసరం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : సురక్షితమైన భవిష్యత్‌కు పునరుత్పాదక శక్తి ఎంతో అవసరమని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పురుత్పాదక శక్తి వనరులపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పోటీల వల్ల వివిధ అంశాలపైన విజ్ఞానం పెరుగుతుందన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

'మార్కెట్‌కు పత్తి తీసుకు రావొద్దు'

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో షెడ్లు అన్ని ధాన్యంతో నిండి పోయి ఉన్నందున పత్తి రైతులు మార్కెట్‌కు పంటను తీసుకురావద్దని మార్కెట్ సెక్రటరీ శంషీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌లో ఎక్కడ ఖాళీ స్థలం లేదని, వ్యాపారులు పత్తి కొనుగోలు చేయమని రాత పూర్వకంగా తెలియజేశారని పేర్కొన్నారు. మార్కెట్‌కు ధాన్యం అధికంగా రావడం వల్ల ప్రతి బుధవారం సెలవు ఉంటుందని, రైతులు గమనించాలని సూచించారు.

మగ్గం వర్క్ శిక్షణ శిబిరం ప్రారంభం

డోర్నకల్, డిసెంబర్ 2 : డోర్నకల్‌లోని సుభాష్ నగర్‌లో కల్పరి ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో పేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. డాక్టర్ డేవిడ్ ఇలియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయతో కలిసి మాట్లాడారు. మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని సూచించారు. కార్యక్రమంలోసంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ డేవిడ్, శైలజ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, స్టెఫిలారెన్స్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు జీ సమర, ఎన్ శిరీష, అమర్ పాల్గొన్నారు. కాగా, శిక్షణకు హాజరైన మహిళలకు రూ.30 వేల విలువైన మగ్గం వర్క్ సామగ్రిని ఉచితంగా అందజేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ పరికిపండ్ల అశోక్

సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

కేసముద్రం, నవంబర్ 2 : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తాళ్లపూసపల్లి పాఠశాల హెచ్ఎం కనకయ్య అన్నారు. హుస్నాబాద్‌కు చెందిన వ్యాపారి ధరావత్ తిరుపతి నాయక్ రూ.25 వేల విలువ చేసే ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను సోమవారం 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తిరుపతి నాయక్ స్నేహితులు రమేశ్‌నాయక్, శ్రీను, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ రూరల్/కురవి/పెద్దవంగర, డిసెంబర్ 2 : జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురు విద్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయా పాఠశాలల్లో వారిని ఉపాధ్యాయులు అభినందించారు. మహబూబాబాద్ మండలం మాధవాపురం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మల్లెబోయిన ఉదయ్‌కిరణ్‌ను హెచ్ఎం సంకా బద్రి నారాయణ అభినందించారు. గణిత నమూనాలో సరూప త్రిభుజ నియమాలను ఉపయోగించి ఎత్తు ను కనుగొనే ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. గైడ్ టీచర్ పరమాత్మ చారి, ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి పాల్గొన్నారు. అలాగే, సిరోలు మండలం కొత్తూరు(సీ) పాఠశాల పదో తరగతి విద్యార్థి కొత్త జశ్వంత్ తయారు చేసిన 'గ్రాస్ స్మాషర్ బిట్వీన్ కాటన్ ప్లాంట్స్' ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్ తెలిపారు. ఈ యంత్రం సాయంతో ఒక వ్యక్తి ఒక గంటలో ఒక ఎకరం తోటకు గడ్డిమందు స్ప్రే చేయవచ్చన్నారు. ఈ మేరకు విద్యార్థి జశ్వంత్‌ను ఉపాధ్యాయులు కరుణాపత్ వీరన్న, రాజ్యలక్ష్మి, విద్యాసాగర్, ముంతాజ్ బేగం, భిక్షం, రహీముద్దీన్ అభినందించారు. పెద్దవంగర ఉన్నత పాఠశాల విద్యార్థిని కే నందిని వేస్ట్ మేనేజ్‌మెంట్ జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. అలాగే, టీ సాయికుమార్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో రెండో బహుమతి సాధించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు గైడ్ టీచర్లు హైమ, శ్రీధర్‌ను అభినందించారు.

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థి ఉదయ్ కిరణ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కురవి : పాఠశాలలో జశ్వంత్‌ను అభినందిస్తున్న హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాం

పోలీసులు దృఢంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. సోమవారం జిల్లాకు నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకుని వచ్చిన కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు అత్యంత చేరువలో ఉంటూ సేవ చేసే అవకాశం ఉందన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ విధులను నిర్వర్తించాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం అనుక్షణం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు చంద్రమౌళి, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : పోలీసులపై ప్రజలకు నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వర్తించాలని డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది పని తీరు, ఫిర్యాదులపై స్పందించే తీరును అడిగి తెలుకున్నారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలపై చర్చించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సరవయ్య, ఎస్సై దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

బావిలో జారి పడి విద్యార్థిని మృతి

కేసముద్రం, డిసెంబర్ 2 : ప్రమాదవశాత్తు బావిలో జారి పడి విద్యార్థిని మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. మండలంలోని బోడ మంచ్య తండాకు చెందిన బోడ లాల్య-దేవి దంపతుల కుమార్తె శ్రావణి (17) హనుమకొండలోని ఓ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నది. సెలవులపై ఇంటికి వచ్చిన ఆమె సోమవారం మేకలను మేపడానికి వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి బావిలో పడిపోయింది. సమీప రైతులు చూసి తల్లిదండ్రులకు సమచారం అందించగా మృతదేహాన్ని బావిలో నుంచి తీసి పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు పంపించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పెద్దవంగర, డిసెంబర్ 2 : తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గంట్లకుంట్లకు చెందిన గుర్రం వెంకన్న వృత్తిలో భాగంగా తాటి వనం వెళ్లి నీరా తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం తొర్రూరులోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

కేసముద్రం, డిసెంబర్ 2 : భార్య అనూషను ఉరి వేసి హత్య చేసిన కేసులో భర్త వీరన్నను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య సోమవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బత్తుల వీరన్న తన భార్య అనూషపై అనుమానంతో ఆదివారం హత్య చేసి, పరారైనట్లు పేర్కొన్నారు. వీరన్న కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నాడనే సమాచారం మేరకు ఎస్సై మురళీధర్ రాజు అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

డోర్నకల్, డిసెంబర్ 2 : గుడుంబా తయారు చేసి, విక్రయిస్తున్న ఇద్దరిపై డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. డోర్నకల్ మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్‌కు చెందిన వెంకటమ్మ గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందగా దాడులు చేసి, 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే, డోర్నకల్ మున్సిపాలిటీ ట్రంకు తండాకు చెందిన తేజావత్ కోమాటి వద్ద కూడా 5 లీటర్ల గుడుంబాను పట్టుకుని, కేసు నమోదు చేసినట్లు వివరించారు.

'నాసిరక బియ్యం వెనక్కి తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : జిల్లాలోని సివిల్ సప్లయ్ అధికారులు సంక్షేమ హాస్టల్‌కు పంపిణీ చేసిన నాసిరకం బియ్యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో బియ్యం నాసిరకంగా ఉండడం వల్ల అన్నం ముద్దగా అవుతున్నదన్నారు. అధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్ల మధు, సూర్యప్రకాశ్, రాజేశ్, వీరేందర్, మహేశ్ పాల్గొన్నారు.

ఇరుముడి కట్టిన స్వాములు

కురవి, డిసెంబర్ 2: మండల కేంద్రంలో మాల ధరించిన అయ్యప్పస్వాములు భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆవరణలో పవిత్ర ఇరుముడి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. బంధుమిత్రులు అధికంగా రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి కేరళ తాంత్రిక పద్ధతిలో ఇరుముడిని పూర్తిచేశారు. గురుస్వాములు బాదె నాగయ్య, కలగూర నాగరాజు ఆధ్వర్యంలో గడిల రంజిత్, సుమన్, వీరేందర్, బోడ వెంకన్న, బాలు, లింగన్న, రాములుతోపాటు 24 మంది తరలివెళ్లారు.

పంట నష్టపోయిన రైతులకు అన్యాయం చేశారు

నర్సింహులపేట, డిసెంబర్ 2 : భారీ వర్షాల కారణంగా వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు పరిహారం అందించే విషయంలో అర్హులైన వారికి అన్యాయం చేశారని మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామ పంచాయతీ వద్ద సోమవారం పలువురు రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడు భూములకు, పంట నష్టం జరుగని వారి పేర్లు లిస్టులో వచ్చాయన్నారు. రెవెన్యూ సర్వే నంబర్ ఆధారంగా ఇష్టం వచ్చినట్లు పరిహారాన్ని ఫలహారంగా చేశారని ఆరోపించారు. వ్యవసాధికారులు కొంత మంది నాయకులు చెప్పిన వారికి మాత్రమే నష్ట పరిహారం అందించి, అర్హులకు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో ఎర్పుల వెంకన్న, కొమురయ్య, వీరన్న, బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతులు

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

నెల్లికుదురు, డిసెంబర్ 2 : మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చిన క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న చేపట్టనున్న ఆటోల బంద్ పోస్టర్‌ను మండలంలోని ఆలేరు గ్రామంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. మోటరు వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, వారిని ఆదుకోవాని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి ఎంవోవీ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 7న చేపట్టే ఆటోల బంద్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సట్ట నరేశ్, నాయకులు కిరి శ్రీనివాస్, ముత్తయ్య, అమీర్, జలంధర్, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొత్తపల్లి రవి

ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీడీవో

అటెండర్ కుటుంబానికి ఆర్థికసాయం

కురవి, డిసెంబర్ 2 : ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న కలీం గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందా డు. ఆదివారం రాత్రి విధులు ముగించుకుని హనుమకొండలోని స్వగృహానికి వెళ్లిన కలీంకు గుండెనొప్పి రావడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కలీం మృతదేహాన్ని ఎంపీడీవో వీరబాబు సందర్శించి, దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబసభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఎల్‌హెచ్‌పీఎస్ మండల కమిటీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా అజ్మీరా శ్రీనివాస్, తేజావత్ మంగీలాల్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ లక్ష్మణ్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

విద్యార్థులు మత్తుకు అలవాటు పడొద్దు

నెల్లికుదురు, డిసెంబర్ 2 : విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి, బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ సూచించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండీల్య ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ అనిల్, అధ్యాపక బృందం, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నర్సింహులపేట, డిసెంబర్ 2 : అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మండలంలోని కౌలస్యదేవిపల్లి శివారు ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్నారన్న సమాచారంతో రెండు ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డీజిల్ దొంగ అరెస్టు

దంతాలపల్లి, డిసెంబర్ 2 : రాత్రి సమయంలో ఇంటి ముందు రోడ్డుపై ఉంచిన వాహనాల నుంచి డీజిల్ దొంగతనం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కనుమనూర్ మండలం గాజుల తండకు చెందిన డేగవత్ చిన్న ఠాగూర్ మండలంలోని నడమట్టిగూడెం స్టేజి వద్ద కాటన్ మిల్ వద్ద వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై నిలిపిన లారీ నుంచి డ్రైవర్ నిద్రిస్తుండగా డీజిల్ దొంగతనం చేశాడని తెలిపారు. ఈ మేరకు అతడిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిచినట్లు తెలిపారు

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చిన్నగూడూరు/దంతాలపల్లి, డిసెంబర్ 2 : ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో చిన్నగూడూరు మండలం వీరారం జడ్పీఎస్ఎస్ విద్యార్థి నవీన్ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించాడు. ఈ మేరకు విద్యార్థితోపాటు గైడ్ టీచర్ రవిని ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, దంతాపల్లి జడ్పీఎస్ఎస్ విద్యార్థి గణేశ్ ఇటీవల జిల్లా స్థాయి వైజ్ఞనిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచి ద్వితీయస్థాయి బహుమతి పొందగా సోమవారం ఉపాధ్యాయులు అభినందించారు

ఆలయంలో వేలం వాయిదా

కురవి, డిసెంబర్ 2 : ఆలయంలో నిర్వహించే సీల్డ్ కొటేషన్, బహిరంగ వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. తలనీలాలు, కొబ్బరి ముక్కల పోగు చేసుకునే హక్కు, దుకాణ గదులు, ఖాళీ స్థలాల కోసం వేలం నిర్వహించే తేదీ వివరాలు త్వరలోనే వెల్లడిస్తామనని పేర్కొన్నారు.

నేడు కొబ్బరి సాగుపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : పట్టణంలోని ఏటి గడ్డ తండా రైతు వేదికలో మంగళవారం కొబ్బరి సాగుపై జిల్లా స్థాయి అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొని కొబ్బరి చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

వర్షంతో రైతుల బెంబేలు

డోర్నకల్, డిసెంబర్ 2 : తుపాన్ ప్రభావంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యంపై ముందుగానే టార్పాలిన్లు, కవర్లు కప్పుతున్నారు. వరి కోతలు పూర్తయి ధాన్యం ఆరబెట్టుకునే సమయంలో ఆకాశంలో మబ్బులు ఎర్పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డోర్నకల్ మండలంలోని వెన్నారం, తోడేళ్ల గూడెం, పెరుమాండ్ల సంకీస, బంజర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు భారీగా ధాన్యం తరలించి ఆరబెట్టారు. ప్రభుత్వం ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి, తరలించాలని కోరుతున్నారు.

వర్షం భయంతో వెన్నారంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై టార్పాలిన్లు కప్పుతున్న రైతులు

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2 : ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. నర్సింహులపేట మండలం బోడ కతండాలో అంగనవాడీ టీచర్‌ను నియమించాలని, గూడూరు మండలం గోపాలపురానికి చెందిన గుండ దుర్గమ్మ ఫించన్ కోసం, మరిపెడ మండలం చిల్లంచర్లకు చెందిన లక్ష్మి పట్టాలో తప్పుగా నమోదైందని, దాన్ని సరి చేయాలని, గుమ్ముడూరులో చిట్యాల పద్మ తన భూమిలో నుంచి అనుమతి లేకుండా రోడ్డు వేస్తున్నారని, వెంటనే ఆపాలని కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలో మొత్తం 104 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

కూలీలకు జీవన భృతి అమలు చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు జీవన భృతిని కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరన్న కోరారు. ఈ మేరకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే జీవన భృతిని కల్పించాలన్నారు. ఆవుల కట్టయ్య, వెంకన్న, పైండ్ల యాకయ్య, పాపారావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు విద్యార్థి

తొర్రూరు, డిసెంబర్ 2 : జాతీయస్థాయి హాకీ అండర్-14 బాలికల విభాగం పోటీలకు తొర్రూరులోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని బీ నందిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీ వనజ తెలిపారు. ఇటీవల హుస్నాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనబరిచి మధ్యప్రదేశ్ లోని భూపాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నందినితోపాటు పీఈటీ అల్వాల కల్యాణిని అభినందించారు.

నందినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వనజ

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కొత్తగూడ, డిసెంబర్ 2 : కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదళ్ల రాజు డిమాండ్ చేశారు. స